# కలం నిఘా

తెలుగు దినపత్రిక

WWW.KALAMNIGHA.COM

హైదరాబాద్ సోమవారం 12 మే 2025

సంపుటి: 15, సంచిక: 35, పేజీలు 6, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## పాక్ దాడిచేస్తే..
## వినాశనం తప్పదు

అమెరికా ఉపాధ్యక్షులు జేడీ వాన్స్‌తో మోదీ



2



2

## శ్రీశైలం ప్రాజెక్టుకు పొంచి ఉన్న ప్రమాదం

స్పిల్ వే పునాది కన్నా లోతుకు ప్లంజ్ పూల్



# పాకిస్తాన్ మోసాలకు భారత్ బలి కావద్దు

భారత్ పోరాటానికి బలిచిస్తాను ఆర్మీ మద్దతు

భారత్‌కు సైనిక శక్తిగా పశ్చిమ సరిహద్దు నుంచి పాక్‌పై దాడికి సిద్ధం

ప్రపంచ ఉగ్రవాద దేశంగా పాక్‌ను గుర్తించాలి

ఓ లేఖను విడుదల చేసిన బలూచిస్తాన్ ఆర్మీ

న్యూఢిల్లీ మే 11 (నిఘా న్యూస్) పాకిస్తాన్ సైన్యంతో యుద్ధం చేస్తున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ సంచలన ప్రకటన చేసింది. భారత్ కు మద్దతు ప్రకటించింది. భారత్ పాకిస్తాన్ పై దాడి చేయాలని బి ఎల్ ఏ ఒక లేఖ జారీ చేసింది.పాకిస్తాన్ తో భారత్ చర్చల నేపథ్యంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన కీలకంగా మారింది. చర్చల అనంతరం పాకిస్తాన్ పై భారత్ నిర్ణయాత్మక చర్య తీసుకుంటే అందుకు తాము మద్దతిస్తామని వెల్లడించింది. భారత్ కు సైనిక శక్తిగా నిలుస్తామని పశ్చిమ సరిహద్దు నుంచి పాక్ పై దాడి చేస్తామని స్పష్టం చేసింది. పాక్ ను ఉగ్రవాద దేశంగా గుర్తించాలని ..మిగతా 2లో



## పీఓకే స్వాధీనం... ఉగ్రవాదుల అప్పగింత...
# భారత్ ఎజెండా

### కాల్పుల విరమణ అతిక్రమిస్తే క్షిపణులతో జవాబు చెప్పండి : ప్రధాని మోడీ

- మేము ఎవరి మధ్య వర్తిత్వాన్ని కోరుకోవడం లేదు, మాకు అవసరమూ లేదు
- ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదు
- సైనికంగా, రాజకీయంగా,
- మానసికంగా పాక్‌ను దెబ్బ కొట్టాము
- జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ కార్యాలయాన్ని పేల్చివేశాము
- బుల్లెట్లతో దాడి చేస్తే.. బాంబులతో సమాధానం ఇచ్చాం
- పాకిస్థాన్ దాడికి ప్రతిస్పందనగా అగ్ని వర్షం కురిపించాం
- నేడు డీజీఎం స్థాయిలో పాకిస్తాన్ భారత్ చర్చలు



న్యూఢిల్లీ మే 11 (నిఘా న్యూస్) కశ్మీర్ విషయంలో తమకు స్పష్టమైన వైఖరి ఉందని భారత్ మరోసారి స్పష్టం చేసింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ తిరిగి రావడమనే ఒకే ఒక్క విషయం మిగిలి ఉందని తేల్చి చెప్పింది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం త్రివిధ దళాల అధిపతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వర్గాల నుండి అందిన సమాచారం మేరకు ఈ నెల 7న పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసిన తర్వాత పాక్ డీజీఎంవోకు సమాచారం ఇచ్చామని, చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పామని వెల్లడించాయి. అయితే, పాకిస్థాన్ నుంచి మాత్రం ఎలాంటి స్పందన రాలేదని తెలిపాయి. ఇరుదేశాల మధ్య కాల్పులు తీవ్ర స్థాయికి చేరుకున్న తర్వాత మే 10న పాకిస్థాన్ నుంచి చర్చలకు ప్రతిపాదన వచ్చినట్లు పేర్కొన్నాయి. భారత్ జరిపిన దాడుల్లో రహీమ్యార్‌ఖాన్ వైమానిక స్థావరం రన్‌వే నేలమట్టమైనట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిలేదని స్పష్టం చేశాయి. బహావల్‌పూర్‌లోని జైషే మహ్మద్ ..మిగతా 2లో

## నడిరోడ్డులో...
## ఈటల బట్టలు విప్పిస్తా

నల్లికుట్ల రాజకీయాలు మానుకోవాలని హెచ్చరిక

లిమిట్స్ దాటి మాట్లాడిన ఈటలకు లిమిట్స్ దాటి సమాధానం

రేవంత్ రెడ్డి పై ఈటల కామెంట్స్‌కు జగ్గారెడ్డి కౌంటర్




హైదరాబాద్ మే 11 (నిఘా న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గురించి కానీ మళ్ళీ ఇంకోసారి లూజ్ కామెంట్స్ చేస్తే నడిరోడ్డులో బట్టలు విప్పి గుంజీలు తీయిస్తానని ఈటల రాజేందర్‌కు టీపీసీసీ వర్కింగ్‌ప్రెసిడెంట్‌జగ్గారెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈటల రాజేందర్ ఇప్పటికైనా నల్లికుట్ల రాజకీయాలు మానుకోవాలని సూచించారు. లిమిట్స్ దాటి నువ్వు మాట్లాడావు. అందుకే నేను లిమిట్స్ దాటి సమాధానం ఇస్తున్నానని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఈటల రాజేందర్ చేసిన కామెంట్స్‌పై జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఒక్కరోజు కూడా ఈటల మాట్లాడలేదని అన్నారు. బీజేపీలో కోరుకున్న పదవులు రాకపోయేసరికి గంజాయి తాగిన వాడి లెక్క ఓ సైకో లాగా మారిపోయాడని ఎద్దేవా చేశారు. బూతులు మాట్లాడేవారికి బూతులతోనే సమాధానం చెబుతానని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. పదవి రాలేదని ఫ్రస్టేషన్‌లో ఈటల మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. నిన్ను చూసి జాలిపడి సీఎం రేవంత్ రెడ్డి వదిలేస్తున్నాడేమో కానీ, మేము అలా వదిలేయమని హెచ్చరించారు.



## నేటి నుండి అందాల భామల
# విహారయాత్ర

72వ అంతర్జాతీయ అందాల పోటీలు

110కి పైగా దేశాల నుంచి సుందరీమణుల రాక

హైదరాబాద్ మే 11 (నిఘా న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మిస్ వరల్డ్ - 2025 పోటీలను హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తోంది. ఇప్పటికే అట్టహాసంగా ప్రారంభమైన 72వ ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో 110కి పైగా దేశాల నుంచి సుందరీమణులు విశ్వసుందరి కిరీటం కోసం పోటీపడుతున్నారు. భారత్ తరపున మిస్ ఇండియా నందిని గుప్తా పోటీలో ఉన్నారు. ఇక అందాల భామలు బృందాలుగా

## తెలంగాణ ఎప్‌సెట్
# ఫలితాలు విడుదల

### టాప్-10 ర్యాంకర్లను ప్రకటించిన అధికారులు




హైదరాబాద్ మే 11 (నిఘా న్యూస్) తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో మొదటి 10 ర్యాంకులూ బాలురకే వచ్చాయి. మొదటి మూడు ర్యాంకులూ ఏపీకి చెందిన విద్యార్థులకు దక్కాయి. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడకు చెందిన పల్లా భరత్‌చంద్రకు మొదటి ర్యాంకు, నంద్యాల జిల్లా కోనాపురం వాసి ఉడగండ్ల రామ్‌చరణ్‌రెడ్డికి రెండో ర్యాంకు, విజయనగరం జిల్లాకు చెందిన హేమసాయి సూర్య కార్తీక్‌కు మూడో ర్యాంకు ..మిగతా 2లో

## వీర జవాన్ కుటుంబానికి...
## 50 లక్షలతో పాటు 25 లక్షల వ్యక్తిగత సాయం

దేశ సరిహద్దుల్లో వీరమరణం పొందిన మురళి నాయక్‌కు పవన్ నివాళి



2





## నా గుండె బరువెక్కింది

మురళీ నాయక్‌కు సీఎం చంద్రబాబు నివాళులు.. ఎమోషనల్ ట్వీట్

జవాన్ మోహన్ సమస్యపై స్పందించిన సీఎం చంద్రబాబు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ

2




2

## పుల్వామా దాడిలో
## పాక్ హస్తం ఉంది

ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్

అంగీకరించిన పాక్ వాయుసేనాధికారి



2

## ట్రంప్ ప్రకటనను...
## తప్పు పట్టిన కాంగ్రెస్

ఏం ప్రయోజనం చేకూరిందని కాల్పుల విరమణకు ఒప్పుకున్నారు

ప్రధానికి లేఖ రాసిన కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ

# నా గుండె బరువెక్కింది

## చంద్రబాబు ఎమోషనల్ ట్వీట్

**అమరావతి మే 11 (నిఘా న్యూస్)** సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతూ మురళీ నాయక్ వీరమరణం పొందిన విషయం తెలిసిందే. తాజాగా అధికార లాంఛనాలతో మురళీ అంత్యక్రియలు ముగిశాయి. సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాలో అధికారిక లాంఛనాలతో జరిగాయి. ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, అనిత, సత్యప్రసాద్.. మురళీ నాయక్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. అంత్య క్రియలు ముగిసే వరకూ అక్కడే ఉన్నారు. అయితే తాజాగా మురళీ నాయక్ కు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. ఎక్స్ వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'వీర జవాన్ మురళీ నాయక్ కు అంతిమ వీడ్కోలు పలుకుతున్నాను. ఒక్కగానొక్క కొడుకును పోగొట్టుకున్న ఆ తల్లిదండ్రుల శోకంతో నా గుండె బరువెక్కింది. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన మురళీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. మురళీ నాయక్ నేడు మన మధ్య లేకపోయినా.... ఆయన దేశం కోసం చేసిన త్యాగం ఎప్పుడూ స్ఫూర్తి రగిలిస్తునే ఉంటుందని తెలుపుతూ నివాళి ఘటిస్తున్నాను' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### జవాన్ మోహన్ సమస్యపై స్పందించిన సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన జవాన్ మోహన్ సమస్యకు పరిష్కారం దొరికింది. ఏపీ జవాన్ మోహన్ సమస్యపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎట్టకేలకు స్పందించారు. జవాన్ సమస్యను వెంటనే పరిష్కరించాలని మదనపల్లి ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషాకు ఆదేశాలు జారీ చేశారు సీఎం చంద్రబాబు. దీంతో అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం చిట్టెమ్మ గారి పల్లెకు చెందిన ఆర్మీ జవాన్ మోహన్ ఇంటి సమస్య పరిష్కరించబడింది.
లోకల్ ఎమ్మెల్యేకు ఆదేశాలు ఇవ్వడమే కాకుండా జవాన్ తండ్రి బయ్యప్ప గారి కృష్ణప్పతో ఫోన్ లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని నారా లోకేష్ కు ఆదేశాలు ఇచ్చారు సీఎం చంద్రబాబు. దీంతో వెంటనే ఆ జవాన్ తండ్రి కృష్ణప్పతో ఫోన్ లో మాట్లాడిన నారా లోకేష్... సమస్యను వెంటనే పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.
మద్యం కుంభకోణం పై ఎక్సైజ్ శాఖ మంత్రి సంచలన వ్యాఖ్యలు
ఇది ఇలా ఉండగా.. చిట్టెమ్మ గారి పల్లెకు చెందిన జవాన్ మోహన్... కుటుంబానికి సంబంధించిన భూమిని కొంతమంది కబ్జా చేశారని తెలుస్తోంది. తన భూమితో పాటు ప్రభుత్వ భూమిని కూడా కబ్జా చేశారని... ఓ వీడియో ద్వారా మోహన్ స్పష్టం చేశాడు. తన భూమిని రక్షించాలని.. ఏపీ ప్రభుత్వాన్ని కోరాడు. ఈ వీడియో వైరల్ కావడంతో తాజాగా చంద్రబాబు నాయుడు స్పందించి.. రంగంలోకి దిగారు.




## వీర జవాన్ కుటుంబానికి 50 లక్షలతో పాటు


# 25 లక్షల వ్యక్తిగత సాయం

### దేశ సరిహద్దుల్లో వీరమరణం పొందిన మురళి నాయక్‌కు పవన్ నివాళి

**సత్యసాయి జిల్లా మే 11 (నిఘా న్యూస్)** దేశ సరిహద్దుల్లో వీరమరణం పొందిన జవాను మురళీ నాయక్‌కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాళి అర్పించారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు వెళ్లి జవాను భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. మురళీనాయక్ తల్లిదండ్రులను ఆయన ఓదార్చారు. కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా అండగా ఉంటాయని భరోసా కల్పించారు. వారికి రాష్ట్రప్రభుత్వం తరఫున రూ.50 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఆయన స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లా కేంద్రంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మురళీనాయక్ కుటుంబానికి ఐదెకరాలతో పాటు 300 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు తెలిపారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేందుకు నిర్ణయించారు. వీరజవాను కుటుంబానికి రూ.25 లక్షల వ్యక్తిగత సాయం చేస్తానని పవన్ హామీ ఇచ్చారు. ఇంకా ఎలాంటి సాయం కావాలన్నా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మురళీనాయక్ కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు.

### ముగిసిన వీర జవాను అంత్యక్రియలు

సత్యసాయి జిల్లా కళ్లితండాలో వీరజవాను మురళీ నాయక్ అంత్యక్రియలు ముగిశాయి. అంత్యక్రియల్లో మంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్, అనిత, సవిత, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, స్థానికులు పాల్గొని నివాళి అర్పించారు.



## పీఓకే స్వాధీనం... ఉగ్రవాదుల అప్పగింత

# భారత్ ఎజెండా

మొదటి పేజీ తరువాయి...

ఉగ్రవాద సంస్థ ప్రధాన కార్యాలయాన్ని నేలమట్టం చేశాం. పాకిస్థాన్‌ను బలంగా, భారీగా, అత్యంత సుదూర ప్రాంతాల్లో దెబ్బతీశాం. అటువైపు నుంచి బుల్లెట్లతో దాడి చేస్తే.. మనం బాంబులతో సమాధానం ఇచ్చాం. బహవల్‌పూర్‌తోపాటు మురుద్కే, ముజఫర్‌బాద్ ఉగ్రవాద కేంద్రాలను నేలమట్టం చేశాం. మే 10న పాకిస్థాన్ దాడికి ప్రతిస్పందనగా అగ్ని వర్షం కురిపించాం. మొత్తం 8 స్థావరాలు లక్ష్యంగా దాడులు చేశాం" అని ప్రభుత్వ వర్గాలు మీడియాకు వెల్లడించాయి.

### ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు

"కశ్మీర్ విషయంలో భారత్‌కు స్పష్టమైన వైఖరి ఉంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను అప్పంగించడం మినహా మరో విషయం లేదు. అంతకుమించి మాట్లాడేది లేదు. ఉగ్రవాదుల అప్పగింతపై వాళ్లు మాట్లాడితే మేమూ మాట్లాడుతాం. మరో విషయంపై మాట్లాడే ఉద్దేశం మాకు లేదు. ఇందులో ఎవరి మధ్యవర్తిత్వాన్ని కోరుకోవడం లేదు. ఎవరూ మధ్యవర్తిత్వం వహించాల్సిన అవసరమూ లేదు" అని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

### పాక్‌కు దెబ్బకొట్టాం..

ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ మూడు లక్ష్యాలను సాధించినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. సైనికంగా, రాజకీయంగా, మానసికంగా పాక్‌ను దెబ్బకొట్టినట్లు తెలిపాయి. ప్రతి రౌండ్‌లోనూ పాకిస్థాన్ పరిస్థితి మరింత దిగజారిందని, భారత్ చేతిలో ఓటమి పాలైందని వెల్లడించింది. పాకిస్థాన్ వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేయగా ఇక పోరాడలేమని దాయాది దేశం తెలుసుకున్నట్లు పేర్కొన్నాయి.

## ట్రంప్ ప్రకటనను...

# తప్పు పట్టిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ మే 11 (నిఘా న్యూస్)** భారత్-పాకిస్థాన్ మధ్య జరిగిన కాల్పుల ఒప్పందంపై పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. పీవోకేను పాకిస్థాన్ ఖాళీ చేయాలని కోరుతూ 1994లో లోక్‌సభ, రాజ్యసభలో ఏకగ్రీవంగా ఆమోదించబడిన తీర్మానం గురించి వారు పునరుద్ఘాటించారు. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి తొలుత అమెరికా అధ్యక్షుడు చేసిన ప్రకటనను ఆ పార్టీ తప్పుబట్టింది. మన దేశ సమస్య అయిన కశ్మీర్‌ను అంతర్జాతీయ సమస్యగా చేయడాన్ని వ్యతిరేకించింది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణ ఒప్పందంపై తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చేయడం మొదలైన విషయాలు చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధానిని కోరారు. భవిష్యత్తులో రాబోయే సవాళ్లను ఎదుర్కోవడానికి, భారత ప్రజల సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శించడానికి ఇది ఒక అవకాశంగా మారుతుందని రాహుల్ అన్నారు. కాల్పుల విరమణ నిర్ణయం తీసుకోవడానికి భారత్‌కు పాక్ నుంచి ఏమి ప్రయోజనం వచ్చిందని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతగా ఖర్గే కూడా ప్రధాని మోదీకి లేఖ రాశారు. కాల్పుల విరమణ ఒప్పందంపై ప్రత్యేక సమావేశంలో తమకు తెలియజేయాలని కోరారు. ఈ విషయంపై కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ మాట్లాడుతూ పీవోకే ఎప్పటికీ భారత్ భూభాగమే అని, దానిని మనం వెనక్కి తీసుకోవాలని అన్నారు. 1994 ఫిబ్రవరి 22న దేశంలో జరిగిన ఉగ్రదాడుల అనంతరం దేశంలో జమ్మూ కశ్మీర్ అంతర్భాగంగా ఉంటుందని లోక్‌సభ, రాజ్యసభ తీర్మానాన్ని ఆమోదించాయని సచిన్ గుర్తు చేశారు. అందులో జమ్మూ కశ్మీర్ ప్రాంతంలో పాక్ అక్రమంగా ఆక్రమించిన ప్రాంతాలను తప్పనిసరిగా వదిలి పెట్టాలని డిమాండ్ చేశామన్నారు. ఈ తీర్మానాన్ని పునరుద్ఘాటించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు.

# పాకిస్తాన్ మోసాలకు భారత్ బలి కావద్దు

మొదటి పేజీ తరువాయి...

బలూచ్ లిబరేషన్ ఆర్మీ డిమాండ్ చేస్తుంది.

### ఏ దేశానికీ కీలుబొమ్మ కాదు

బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఏ దేశానికీ కీలుబొమ్మ కాదని, ప్రాంతీయ సైనిక, రాజకీయ సమీకరణాలలో నిర్ణయాత్మక పార్టీ అని స్పష్టం చేసింది. పాకిస్తాన్ శాంతి, కాల్పుల విరమణ ప్రకటనలను బీఎల్ఏ మోసంగా అభివర్ణించింది. ఇది పాకిస్తాన్ వ్యూహాత్మక చర్య అని తెలిపింది. పాకిస్తాన్ మాటలకు బలైపోవద్దని, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని భారత్ కు విజ్ఞప్తి చేసింది. పాకిస్తాన్ను ఉగ్రవాద కర్మాగారంగా అభివర్ణించిన బి ఎల్ ఏ. పాకిస్తాన్ నిఘా సంస్థ ఐ ఎస్ ఐ ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రంగా ఉందని పేర్కొంది. పాకిస్తాన్ ఉన్నంత కాలం ఈ ప్రాంతంలో ఉగ్రవాదం, అస్థిరత కొనసాగుతాయని బిఎల్ఎ హెచ్చరించింది. పాకిస్తాన్ను నాశనం చేయాలని నిర్ణయించుకుంటే, పశ్చిమ సరిహద్దు నుండి సైనిక మద్దతు అందించడానికి బి ఎల్ ఏ సిద్ధంగా ఉందని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తెలిపింది.

## పుల్వామా దాడిలో

# పాక్ హస్తం ఉన్నం

### ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్
### అంగీకరించిన పాక్ వాయుసేనాధికారి

**ఇస్లామాబాద్ మే 11:** కశ్మీర్‌లోని పుల్వామాలో 40 మంది పారామిలిటరీ సిబ్బంది మరణానికి కారణమైన బాంబుదాడి వెనుక తమ హస్తం ఉందని పాక్ అంగీకరించింది. ఈ విషయాన్ని ఆ దేశ వాయుసేన ఎయిర్ వైస్ మార్షల్ ఔరంగజేబ్ అహ్మద్ ప్రెస్‌మీట్‌లో అంగీకరించారు. దీంతో ఉగ్రవాదంతో తమకు సంబంధం లేదని ఇస్లామాబాద్‌లోని నేతలు చెబుతున్నవి మొత్తం కాకమ్మ కబుర్లే అని తేలిపోయింది. ఇటీవల ఆపరేషన్ సిందూర్ సందర్భంగా జరిగిన ప్రెస్‌మీట్‌లో డీజీఐఎస్‌పీఆర్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి, నేవీ ప్రతినిధితో కలిసి ఔరంగజేబ్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "పాక్‌కు చెందిన గగనతలం, భూభాగం, జల సరిహద్దులకు లేదా ప్రజలకు ముప్పుగా పరిణమిస్తే, వాటిని ఎదుర్కొనేందుకు మేం రాజీ పడబోం. దానిని పట్టించుకోకుండా ఉండలేం. మా దేశానికి కట్టుబడి ఉంటాం. మా దేశ ప్రజల కీర్తి మొత్తం దళాల్లోనే ఇమిడి ఉండటంతో,మేము ఎప్పుడూ దానిని నిలబెట్టుకుంటాం. పుల్వామాలో మా అద్భుతమైన ఎత్తుగడలను చూపించాం. మా కార్యదక్షత వ్యూహాత్మక చతురతను ఇప్పటికే ప్రదర్శించాం" అని వ్యాఖ్యానించారు.



ఔరంగజేబ్ అహ్మద్ వ్యాఖ్యలతో పాక్ ఉగ్రవాదాన్ని పోషిస్తోందన్న విషయం మరోసారి స్పష్టమైంది. నాడు పుల్వామా దాడితో తమకు సంబంధం లేదని పాకిస్థాన్ ఎంత బుకాయించినా, తాజాగా వాయుసేనాధికారి వ్యాఖ్యలతో వాస్తవం బయటకు వచ్చింది. తాజాగా పహల్గాం దాడిపై కూడా ఇలానే స్పందిస్తోంది.

# పాక్ దాడిచేస్తే.. వినాశనం తప్పదు

### అమెరికా ఉపాధ్యక్షులు
### జేడీ వాన్స్‌తో మోదీ

**న్యూఢిల్లీ మే 11 (నిఘా న్యూస్)** భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ వీటికి ముగింపు పలికేందుకు తాము మధ్యవర్తిత్వం వహిస్తామంటూ అమెరికా ముందుకొస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీతో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల సంప్రదింపులు జరిపారనే వార్తలు వచ్చాయి. ఆ క్రమంలో పాకిస్థాన్ ఒకవేళ దాడి చేస్తే ప్రతిస్పందన అత్యంత దారుణంగా, వినాశకరంగా ఉంటుందని జేడీ వాన్స్‌కు ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు అమెరికా మీడియా కథనం వెల్లడించింది. ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చితే పూర్తిస్థాయి యుద్ధానికి దారితీస్తుందని ప్రధాని మోదీ తో జేడీ వాన్స్ పేర్కొన్నట్లు తెలిసింది. దీనికి మోదీ బదులిస్తూ పాకిస్థాన్ ఎటువంటి దాడులు చేయకుంటే తాము కూడా సంయమనం పాటిస్తామని చెప్పినట్లు సమాచారం. ఒకవేళ పాకిస్థాన్ ఏదైనా చేస్తే ప్రతిస్పందన అత్యంత దారుణంగా వినాశకరంగా ఉంటుందని జేడీ వాన్స్‌కు ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు అమెరికా మీడియా కథనం వెల్లడించింది. అయితే, అదే



రోజు రాత్రి భారత్‌లోని 26 ప్రదేశాలపై పాకిస్థాన్ దాడులు చేయగా వాటన్నింటినీ భారత బలగాలు సమర్థంగా తిప్పికొట్టాయి. అనంతరం పాక్ వైమానిక కేంద్రాలపైనా భారత్ విరుచుకుపడింది. దీంతో కాల్పుల విరమణకు సిద్ధమంటూ పాక్ సైన్యం కోరడంతో తాత్కాలిక విరమణకు భారత్ అంగీకరించింది.
తాత్కాలిక కాల్పుల విరమణకు అంగీకరించిన కొద్ది గంటల్లోనే పాక్ మళ్లీ దాడులకు తెగబడటం.. అనంతర పరిణామాలపై త్రివిధ దళాలతో ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇలా ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ స్థాయిలో మే 12న చర్చలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం నుంచి కీలక స్పందన వచ్చింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను అప్పంగించడం మినహా మరో విషయంపై మాట్లాడేది లేదని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

# శ్రీశైలం ప్రాజెక్టుకు పొంచి ఉన్న ప్రమాదం

### స్పిల్ వే పునాది కన్నా లోతుకు ప్లంజ్ పూల్

**అమరావతి మే 11 (నిఘా న్యూస్)** శ్రీశైలం ప్రాజెక్టులో స్పిల్ వే వద్ద ఏర్పడిన ప్లంజ్ పూల్(పెద్ద గొయ్యి) ఏప్రాన్ కన్నా దిగువకు విస్తరించింది. ప్రాజెక్టు స్పిల్ వేకు సమాంతరంగా కొద్ది దూరంలో పునాది కన్నా దిగువన గొయ్యి పడింది. కోతను నివారించేందుకు ఏర్పాటు చేసిన స్టీలు సిలిండర్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. జాతీయ డ్యాం భద్రతా అథారిటీ ఛైర్మన్ అనిల్ జైన్‌తో కూడిన నిపుణుల బృందం ఇటీవల ప్రాజెక్టును సందర్శించి తక్షణం చేపట్టాల్సిన పనులపై సిఫారసులు చేసింది. శ్రీశైలం ప్రాజెక్టులో భద్రతా పనుల్లో జాప్యంపై అసంతృప్తి వ్యక్తంచేసింది. రెండు తెలుగు రాష్ట్రాలకూ కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు భద్రత పనులు జగన్ సర్కారు హయాం నుంచి ఆలస్యమవుతూ ఉన్నాయి. 2022లో ఒకసారి, 2024లో ఒకసారి జాతీయ డ్యాం భద్రత అథారిటీ ఈ ప్రాజెక్టును సందర్శించి, పలు సిఫారసులు చేసింది. వాటి ఆధారంగా చేపట్టాల్సిన పనుల్లో అడుగు ముందుకు పడటంలేదు. తాజాగా తెలంగాణ రాష్ట్రం ఈ ప్రాజెక్టు పరిస్థితిపై జాతీయ డ్యాం భద్రతా అథారిటీకి ఫిర్యాదు చేయడం, అథారిటీ ఛైర్మన్‌ను రాష్ట్రానికి వచ్చి ప్రాజెక్టును సందర్శించాలని ఏపీ కోరడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. సీఎం చంద్రబాబు వద్ద త్వరలో జలవనరుల శాఖ అంశాలపై సమావేశం ఉంది. ఈ సందర్భంగా శ్రీశైలం ప్రాజెక్టు భద్రతా పనులపైనా చర్చించనున్నారు.

### నీటి ప్రవాహంతో కోత

శ్రీశైలంలో ఏప్రాన్ 169 మీటర్ల వద్ద ఉంటే ప్లంజ్ పూల్ 122 మీటర్ల వరకు ఉంది. అంటే ఏప్రాన్ కన్నా లోతుకు దాని సమాంతరంగా ఈ గొయ్యి ఉంది. అది విస్తరిస్తూ ఉంది. శ్రీశైలం ప్రాజెక్టులో అత్యంత లోతైన ఫౌండేషన్(పునాది) తొమ్మిదో బ్లాకులో 134 మీటర్ల వద్ద ఉంది. ప్రస్తుతం ప్లంజ్ పూల్ దాని కన్నా 12 మీటర్ల లోతులో ఉందని గుర్తించారు. ప్రస్తుతానికి ప్రమాదం లేదని డ్యాం భద్రతా నిపుణులు పేర్కొన్నా ప్లంజ్ పూల్ విస్తరించకుండా చర్యలు అవసరమని చెబుతున్నారు. స్పిల్ వే మీదుగా ఉధృతంగా వచ్చి పడే నీటి ప్రవాహం వల్ల తీవ్ర కోత ఏర్పడుతోంది. క్రమంగా గొయ్యి పెరుగుతోంది. 1984లో ప్రారంభ దశలోనే ఈ సమస్యను గుర్తించారు. స్పిల్ వే ఫౌండేషన్(పునాది)కు, ఏప్రాన్‌కు నష్టం జరగకుండా చూడాలని భావించారు. ఏప్రాన్ పక్కనే స్టీల్ సిలిండర్లు ఏర్పాటు చేయాలని అప్పట్లో నిర్ణయించారు. అందుకు అనుగుణంగా 1.98 వ్యాసం, 18 మీటర్ల ఎత్తుతో 62 సిలిండర్లలో కాంక్రీటు నింపి 1985-87 మధ్య ఏర్పాటు చేశారు. ఆ సిలిండర్లలో 20 ధ్వంసమైనా వాటిని మార్చలేదు. ధ్వంసమైన సిలిండర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్లంజ్ పూల్, స్పిల్ వే ఫౌండేషన్ దాకా విస్తరించకుండా ఉంటుందని తాజాగా నిపుణులు పేర్కొన్నారు. 12 సిలిండర్లు పూర్తిగా, మరో 8 సిలిండర్లు పాక్షికంగా శిథిలమయ్యాయి. ఏప్రాన్‌లోకి రహదారి నిర్మించాల్సి ఉంది. స్పిల్ వే దిగువన ఎడమ, కుడి కొండ గట్లు జారి పోతున్నాయి. ఈ కొండల వాలుకు క్రీటింగు చేయాల్సి ఉంది. డ్రిప్ కింద రూ.200 కోట్ల అంచనాతో తొలి విడత పనులు చేపట్టేందుకు ప్రతిపాదించినా ముందడుగు పడటం లేదు. డ్రిప్ పథకాన్ని వినియోగించుకోవాలా, లేదా అన్న విషయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ఎటూ తేల్చడం లేదు. 2024లో రూ.14.70 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి రూ.2 కోట్లే విడుదల చేశారు. ప్రస్తుతం కొన్ని పనులు జరుగుతున్నాయి. కీలక పనులకు నిధులు అవసరం.

## తెలంగాణ ఎప్‌సెట్

# ఫలితాలు విడుదల

మొదటి పేజీ తరువాయి...

వచ్చాయి. హైదరాబాద్‌లోని నాచారానికి చెందిన మెండె లక్ష్మీభార్గవ్‌కు నాలుగో ర్యాంకు లభించింది. మంత్రిరెడ్డి వెంకట గణేశ్ రాయల్ (మాదాపూర్)కు ఐదో ర్యాంకు, సుంకర సాయి రిశాంత్‌రెడ్డి (మాదాపూర్) ఆరో ర్యాంకు, రష్మిత్ బండారి (మాదాపూర్) ఏడో ర్యాంకు, బనిబ్రత మాజీ (బడంగ్‌పేట్)కు ఎనిమిదో ర్యాంకు, కొత్త ధనుష్‌రెడ్డి (హైదరాబాద్)కు తొమ్మిదో ర్యాంకు, కొమ్మ కార్తీక్ (మేడ్చల్)కు పదో ర్యాంకు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అగ్రికల్చర్-ఫార్మా ఫలితాల్లో మేడ్చల్‌కు చెందిన సాకేత్‌రెడ్డికి మొదటి ర్యాంకు వచ్చింది. కరీంనగర్‌కు చెందిన సబ్బాని లలిత్ వరేణ్య (కరీంనగర్)కు రెండో ర్యాంకు, వరంగల్‌కు చెందిన అక్షిత్‌కు మూడో ర్యాంకు లభించాయి. సాయినాథ్ (కొత్తకోట, వనపర్తి)కు నాలుగో ర్యాంకు, బ్రాహ్మణి (మాదాపూర్)కి ఐదో ర్యాంకు, గుమ్మడిదల తేజస్ (కూకట్‌పల్లి)కు ఆరో ర్యాంకు, అఖిరానందన్‌రెడ్డి (నిజాంపేట)కు ఏడో ర్యాంకు, భానుప్రకాశ్‌రెడ్డి (సరూర్‌నగర్)కి ఎనిమిదో ర్యాంకు, శామ్యూల్ సాత్విక్ (హైదర్‌గూడ)కు తొమ్మిదో ర్యాంకు, అద్దుల శశికరణ్‌రెడ్డి (బాలాపూర్)కి పదో ర్యాంకు వచ్చాయి.

# నేటి నుండి అందాల భామల విహారయాత్ర

మొదటి పేజీ తరువాయి...

ఏర్పడి తెలంగాణలోని చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ ఆలయాలను సందర్శించనున్నారు. ఈ క్రమంలో నేటి సోమవారం నాగార్జునసాగర్ లోని బుద్ధ వనాన్ని సందర్శించనున్నట్టు తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి ప్రత్యేక వాహనంలో ఆసియా దేశాలకు చెందిన 30 మంది మిస్ వరల్డ్ పోటీదారులు నాగార్జున సాగర్ లోని విజయ విహార్ అతిథి గృహానికి చేరుకుంటారు. ఆ తర్వాత మీడియా కోసం గ్రూప్ ఫొటోలు దిగనున్నారు. ఇక విజయ్ విహార్ నుంచి బుద్ధ వనానికి చేరుకుంటారు. బుద్ధ పూర్ణిమ కావడంతో బుద్ధుడికి పుష్పాంజలి ఘటిస్తారు. మహాస్థూపంపై ఉన్న విగ్రహాల గురించి వారికి ప్రముఖ బౌద్ధ విశ్లేషకుడు డాక్టర్ ఈమని శివనాగి రెడ్డి వారికి వివరిస్తారు. చివరగా మహాస్థూపం లోపల ధ్యానం చేసి ఐదు నిమిషాల పాటు మాంగ్స్ చాటింగ్‌లో పాల్గొంటారు. మహా స్తూపం నుంచి జాతక పార్కును సందర్శించి బుద్ధుడి చరిత్ర, తెలంగాణ



బుద్ధిజం, బౌద్ధ విశేషాలు తెలుసుకుంటారు. అక్కడే బుద్ధ చరితపై డ్రామా కూడా ప్రదర్శించనున్నారు. బుద్ధ వనంలో డిన్నర్‌లో పాల్గొని తిరిగి హైదరాబాద్ బయలుదేరుతారు. దీంతో అందాల భామలు స్టే చేయనున్న విజయ విహార్, బుద్ధ వనం, మహా స్తూపానికి విద్యుత్ దీపాలతో అధికారులు అలంకరించారు. పోటీదారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేపట్టారు. మరోవైపు ఈ నెల 15న యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రాన్ని, భూదాన్ పోచంపల్లిలో పర్యటించనున్నారు. పోచంపల్లి పట్టు వస్త్రాలకు వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. వారి పర్యటన కోసం అధికారులు రూరల్ టూరిజం పార్కులో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పోచంపల్లికి సాయంత్రం వచ్చే అందాల భామలకు టూరిజం ప్రధాన ద్వారం నుంచి లోపలి మ్యూజియం వరకు మహిళలు కోలాటాలతో స్వాగతం పలుకుతారని సమాచారం. అలానే అదే రోజున యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని 10 మంది సుందరీమణులు దర్శించుకోనున్నారు. 15వ తేదీ సాయంత్రం ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఇందుకోసం అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతను ఏర్పాటు చేస్తున్నారు.



మల్లాపూర్ డివిజన్ ఎస్సి కాలనీ సమస్యల పరిష్కారం కోసం గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ బస్తి సమావేశ వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లాపూర్ కాంగ్రెస్ ఎస్ సి సెల్ అధ్యక్షులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

– మల్లాపూర్, మే 11 (నిఘా న్యూస్):

## ఎస్ఆర్కె ప్రాపర్టీస్ కార్యాలయం ప్రారంభం




**బోడుప్పల్, మే 11 (నిఘా న్యూస్):** బోడుప్పల్ రాజశేఖర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్కె ప్రాపర్టీస్ కార్యాలయాన్ని ఆదివారం బిఆర్ఎస్ మాజీ కార్యదర్శి, తెలంగాణ ఉద్యమ నాయకులు నేర్ధం భాస్కర్ గౌడ్ ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఈరెల్లి రవీందర్ రెడ్డి, పున్నం రాజు, శ్రీనివాస్ చారి, మౌలాలి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కె ప్రాపర్టీస్ వ్యవస్థ ప్రతినిధులు కేశవులు, శ్రీనివాస్ యాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## భారత సైన్యానికి మరింత శక్తిని ప్రసాదించాలి

### లోకేశ్వరంలో బిజెపి నాయకుల పూజలు



**లోకేశ్వరం, మే 11(నిఘా న్యూస్):** పాకిస్తాన్ దుష్టశక్తుల్ని తరిమి కొట్టేలా భారత సైన్యానికి మరింత శక్తిని ప్రసాదించాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రమైన లోకేశ్వరం శివాలయంలో మండల బిజెపి అధ్యక్షుడు బొడికే సాయన్న, మండల నాయకులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్లో ఉగ్రమూకలను భారత సైన్యం మట్టి కరిపించి, మన సైనిక శక్తి సత్తా ప్రపంచానికి చాటామన్నారు. ఇద్దరు మహిళల సారథ్యంలో పాక్ ఉగ్రస్తావరాలను, వైమానిక ధ్వంసం చేయడంతో శత్రుదేశం తోక ముడవాల్సి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్, మాజీ సర్పంచ్ శ్రీధర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ చిన్నారావు, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

## దళిత కాలనీని పట్టించుకోని కార్పొరేటర్



**హనుమకొండ, మే 11 (నిఘా న్యూస్):** హసన్పర్తి మండలం దేవన్నపేట గ్రామం బతుకమ్మ కాలనీ–2 లో సిసి రోడ్డు వేసి సుమారుగా ఐదు సంవత్సరాలు కావస్తున్నా మురికి కాలువలు వెయ్యని కారణంగా కాలనీలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంధని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. స్టానిక కార్పొరేట్ కు పలు మార్లు వినతి పత్రం ద్వారా విన్నవించుకున్నా ఫలితం లేదని అన్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ దళిత కాలనీలో సీసీ రోడ్డులు వేసి డ్రైనేజీ కాలువలు తియ్యక పోవడం వల్ల కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,మోరీలు లేక ఇంటికో గుంత తీస్తే వాటి నుండి వచ్చే ధుర్వాసన, ధోమల వల్ల అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. అలాగే ధళిత కాలనీ లకు చెత్త బండి వచ్చిన ధాఖలా లేధన్నారు. 65వ డివిజన్ కార్పొరేటర్ దివ్యరాణి ఈ డ్రైనేజీ కాలువల సమస్యలు తక్షమే పరిష్కరించలని,అలగే వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు ఈ సమస్యల పై దృష్టి సాధించాలని డిబిఎఫ్ హనమకొండ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నేస్తం యుత్ అధ్యక్షుడు రాజశేఖర్ మరియూ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కేఎల్ రెడ్డి నగర్ రోడ్డు పనులకు 64 లక్షల నిధులు

### సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



**మల్లాపూర్, మే 11 (నిఘా న్యూస్):** మల్లాపూర్ 5వ డివిజన్లో కేఎల్ రెడ్డి నగర్ కాలనీలో రోడ్లు అస్తవ్యస్తంగా మార దంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీవాసులు ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ పరమేశ్వర్ రెడ్డి ఆశ్రయించి తమ పరిస్థితిని తెలియజేశారు. ముఖ్యమంత్రి సంబంధిత అధికారుల దృష్టికి పరమేశ్వర్ రెడ్డి తీసుకెళ్లి రూ. 64లక్షల రూపాయలు మంజూరు చేయించారు. కేటాయించినందుకు మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతూరి రాజు గౌడ్, మక్తల బాలరాజ్, సురేష్, ఫాసూదుద్దిన్, నాధులల్ శ్రీనివాస్, సోనీ, శ్రీనివాస్, అక్బర్, జయంత్, నరేందర్, వినేష్ యాదవ్, గణేష్, వినేయ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పొదుపు ద్వారనే కుటుంబం సురక్షితం

### ప్రగతి సొసైటీ పొదుపు వ్యవస్థాపకులు ఆంజనేయులు



**మహేశ్వరం, మే 11(నిఘా న్యూస్):** పొదుపు ద్వారా కుటుంబం ఆర్థికంగా, స్థిరంగా, సురక్షితంగా ఉంటుందని నవ కార్మిక ప్రగతి సొసైటీ పొదుపు సంఘం వ్యవస్థాపకుడు ప్రస్తుత అధ్యక్షుడు నవపేట్ ఆంజనేయులు అన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీరామకాలనీలోని నవ కార్మిక ప్రగతి సొసైటీ పొదుపు సంఘం 13వ వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు అనేది భవిష్యత్తు కోసం డబ్బును పక్కన పెట్టడం, అనవసర ఖర్చులను తగ్గించడం, ఆర్థిక లక్ష్యాలను అధిగమిస్తుంది అన్నారు.

**భవిష్యత్తు కోసం ప్రణాళిక..**

పిల్లల విద్య, పెళ్లి, లేదా ఇతర ముఖ్యమైన అవసరాల కోసం పొదుపు చేయడం ద్వారా కుటుంబం భవిష్యత్తును సురక్షితంగా ప్రణాళిక చేయవచ్చన్నారు. మొదట రూ. 11వందలతో ప్రారంభమై ప్రస్తుతం 1.76లక్షల పొదుపు ఉందన్నారు. రూ. 400 పింఛన్, నవ కళ్యాణ జ్యోతి కింద నూతనంగా వివాహము అయ్యే యువతికి రూ. 1816 ఆర్థిక సహాయం, పొదుపు సంఘం సభ్యులలో అనుకోకుండా ఎవరైనా అకాల మరణం సంభవిస్తే అప్పు మాఫి అవుతుందన్నారు. అంత్యక్రియలకి రూ. 9 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నవ కార్మిక ప్రగతి సొసైటీ పొదుపు సంఘం సలహాదారులు రావుల గళ్ళ యాదగిరి, ఉపాధ్యక్షురాలు ఇక్కే సత్తమ్మ, కార్యదర్శి నరసింహ యాదవ్, కోశాధికారి బాస శంకర్, పాలకవర్గ సభ్యులు మహేష్ కుమార్ , స్వరూప, చంద్రశేఖర్, వి. ఆంజనేయులు, కృష్ణ, బుడుమాల కుమార్, పొదుపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్లో నేటి నుండి పెద్దమ్మ తల్లి ఉత్సవాలు

- బుధవారం పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన
- మూడు రోజుల పండుగకు భారీ ఏర్పాట్లు



**హనుమకొండ, మే 11 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల ఖిలా వరంగల్ మండల పరిధిలోని తిమ్మాపూర్ ఆవేల్లో నూతనంగా ముదిరాజ్ కులస్తులకు ఇలవేల్పైన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. నూతన పెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభ కార్యక్రమాలు సోమవారం నుండి బుధవారం వరకు జరగనున్నాయి ఈ కార్యక్రమాలు మూడు రోజులపాటు జరగనున్నాయని నిర్వాహకులు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి పూర్వీకులు ఆలయ నిర్మాణం చేయాలని అనుకునేవారు. ఈరోజు వారి ఆశయాలు నెరవేరుతుందని గ్రామంలో అత్యధిక జనాభా కలిగిన గ్రామంగా గుర్తింపు పొంది గ్రామంలో మా కులస్తుల ఇలవేల్పు అయిన పెద్దమ్మ తల్లి ఆలయం లేక చాలా బాధాకరంగా ఉండేది ఇప్పుడు మేము ముదిరాజ్ కులస్తులందరూ ఏకమై స్వచ్ఛందంగా విరాళాలు ఇస్తూ కులస్తులు అందరూ గ్రామంలోని వివిధ కులాల వారు ఆర్థిక సహాయం చేసి సహకరిస్తున్నారని ఆలయ నిర్మాణ కమిటీ తెలిపారు. ఆలయం నుండి తిమ్మాపురం గ్రామంలో వీధి వీధినా మైకులు విద్యుత్ దీపాలు అమర్చి ఆలయం వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## మాతృ మూర్తి ప్రతిక్షణం పూజ్య నీయులు

### పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్




**హైదరాబాద్, మే 11 (నిఘా న్యూస్):** భారతీయ సాంప్రదాయంలో తల్లికి అంటూ ప్రత్యేకమైన రోజు లేదని అనునిత్యం మాతృ మూర్తిని పూజనీయులుగా భావించాలి అనే సంస్కారం మనది అని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. ఆదివారం రవీంద్రభారతి ప్రధాన వేదికపై గ్లోబల్ ఈవెంట్స్ నిర్వహణలో అంతర్జాతీయ మాతృదినోత్సవం సందర్భంగా 'మా తుజ్జే సలాం–అమ్మా నీకు వందనం' శీర్షికన నృత్య సంగీత ప్రదర్శన జరిగింది. నాట్య గురువులు హర్షినీ శ్రీనివాస్, కాసుల ఐశ్వర్య, రేణుక, సంస్కృతి, చంద్రికమీనాక్షిలకు చెందిన శిష్య బృందం సుమారు రెండు వందల మంది వాగ్గేయ కారుల కీర్తనలతో చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రులు గురువులు మార్గ దర్శకులుగా ఉత్తమ సంస్కారం పిల్లలకు నేర్పాలనీ చెప్పారు. ఈ సంగీత నృత్య ప్రదర్శనలు రైజింగ్ స్టార్ట్స్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదుకెక్కినట్లు భారత్ వరల్డ్ రికార్డ్స్ వ్యవస్థాపకులు లయన్ కెవి. రమణారావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి మాల్యాద్రి, నటుడు కిరణ్ కుమార్, పారిశ్రామిక వేత్త చకిలం సుధాకర్, టీవీ నటి నైనిష రాయ్, మమతలతో పాటు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ పై నుండి... కిందికి దిగే ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్ల కరువు

### వేగ నియంత్రణ లేకపోవడంతో జరుగుతున్న ప్రమాదాలు



**అంబర్పేట, మే 11(నిఘా న్యూస్):** అంబర్ పేట ఫ్లైఓవర్కు ఇరువైపులా కిందికి దిగే ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధానంగా గోల్నాక వైపు వాహనాలు రాకపోకలు సాగించే ప్రాంతంలో రోడ్డు ఏటవాలుగా ఉండడంతో వేగ నియంత్రణ లేకపోవడం ప్రమాదాలు జరుగుతున్నాయి. గోల్నాకలో ఫ్లైఓవర్ దిగే ప్రాంతంలో తులసీనగర్ కాలనీ, లేబర్ అడ్డాలు ఉన్నాయి. దీంతో కాలనీ నుంచి వచ్చే వాహనాలను ఫ్లైఓవర్ పైనుంచి వచ్చే వాహనాలు ఢీకొంటూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఉదయం వేళలో లేబర్ అడ్డపై నిలబడుతున్న వారిపైకి వాహనాలు వేగంగా దూసుకు వస్తున్నాయని వారు పేర్కొంటున్నారు. ఫ్లైఓవర్ ప్రారంభం నుండి ప్రతిరోజు ఇక్కడ రెండు, మూడు ప్రమాదాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఇప్పటికైనా గోల్నాక వైపు ఫ్లైఓవర్ దిగే ప్రాంతంలో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు హైవేపై నిబంధన ప్రకారం స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటుచేసి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## శ్రీనగర్ కాలనీలో ఘనంగా మాతృ దినోత్సవం






**రామంతాపూర్, మే 11 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ మాతృ దినోత్సవ సందర్భంగా ఆదివారం రామంతపూర్ శ్రీనగర్ కాలనీలో ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు ఎంఏ జలీల్ పాషా ఆధ్వర్యంలో మాతృ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని వయోవృద్ధులైన మహిళలను సత్కరించి కేక్ కట్ చేయించు కేక్ కట్ చేసి అమ్మకు ప్రేమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు సువర్ణ, విజయలక్ష్మి, స్వప్న, పద్మ, శ్వేత, విజయ లక్ష్మి, మౌనిక, లాస్య తదితరులను ఎంఏ జలీల్ పాషా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జలీల్ పాషా మాట్లాడుతూ మాతృ దినోత్సవం కేవలం సంవత్సరంలో ఒక రోజు మాత్రమే కాదని ప్రతి రోజు జరుపుకోవాల్సిన పండుగ అని తెలిపారు. ప్రతి ఒక్కరికి అమ్మ లేనిదే జీవితం లేదని అమ్మలను గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని వయోభారం పడిన వారిని ఆదరించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రబ్బానీ భాయ్, రఫీక్ భాయ్, సంతోష్, అంజయ్య, మల్లేష్, నర్సింహా, వినోద్, గణేష్, జంగయ్య, జంగారెడ్డి, సాయి, మల్లేష్, అడవయ్య , యాది, అరుణ్, విజయ్, కరుణాకర్ నాతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి

### ముధోల్ బిఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యులు లోలం శ్యాంసుందర్



**లోకేశ్వరం, మే11 (నిఘా న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో అధికారులు పారదర్శకత పాటించి లబ్దిదారులను ఎంపిక చేయాలని ముధోల్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ లోలం శ్యాంసుందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. నియోజకవర్గంలో అన్ని మండలాలలో తమ స్వార్ధ ప్రయోజనాల కోసం లిస్టు తయారుచేసిన లిస్టులే అధికారులు ఆమోదించాలని అధికారులపై ఒత్తిడి తీసికొస్తూ అధికారులని భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని అన్నారు. ఎల్1, ఎల్2, ఎల్3, అనే తారతమ్యం లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంలో అన్ని మండలాలలో అన్ని గ్రామాలలో పర్యవేక్షిస్తామని ఎటువంటి అవకతవకలకు పాల్పడ్డ ఎంతటి వారినైనా ఉపేక్షించే పనిలేదని అధికారులు ఈ విషయంలో తగు జాగ్రత్త వహించాలని లేనియెడల ఎస్సీ,ఎస్టీ కమిషన్, న్యాయస్థానాలను ఆశ్రయిస్తానని మరల విచారణ చేయిస్తామని అట్టి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు ఉపేక్షించబోమని హెచ్చరించారు. నియోజకవర్గ పర్యటనలు ప్రతి మండలంలో ప్రజల నుంచి నిరసన వ్యక్తం అవ్వక మునుపే లబ్ధిదారుల సర్వే చేసి నిరుపేదలైన లబ్దిదారులను ఎంపిక చేయాలని ముధోల్ నియోజకవర్గ బిఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాది జెడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ డిమాండ్ చేశారు.



**టీజీ ఈఏపీసీఈటీ 2025లో బడంగ్పేట్ కు చెందిన గుడ్ల కీర్తన స్టేట్లో 2154 వ సాధించారు. ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో 982మార్కులతో రాష్ట్రస్తాయి ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలుపుతూ ఆమెకు ఉజ్జ్వల భవిష్యత్తు ఉండాలని కోరుకున్నారు.**

– బాలాపూర్, మే 11 (నిఘా న్యూస్):



**కుబీర్ మండలంలోని హల్ద గ్రామనికి చెందిన మాజీ ఉప సర్పంచ్ మారేరావ్ విజయ్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.**

– లోకేశ్వరం, మే 11 (నిఘా న్యూస్):

## శిల్పారామంలో అలరించిన ప్రదర్శనలు



**ఉప్పల్, మే 11 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో మాతృ దినోత్సవం సందర్భంగా సైని నృత్యాలయా గురువు నేహా సింగ్ మాతృ దినోత్సవం సందర్భంగా "వాత్సల్య యాత్ర" ది జర్నీ అఫ్ ఆన్స్పోకెన్ లవ్ థేమటిక్ ప్రెసెంటేషన్ని ప్రదర్శించి మెప్పించారు. పాల్గొన్న కళాకారులూ నేహా సింగ్, శృతికిరణ్, అనన్య, స్వీకృతి, జోషిత, హిరణ్మయి,లోహిత, మహతి, హంసిని, విశాఖ, మయూఖ, శ్రీనిధి, శృతి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## పాత్రికేయుని కూతురు వివాహ వేడుకల్లో ఎంపి శబరి




**నంద్యాల, మే 11 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సీనియర్ పాత్రికేయుడు భాస్కర్ గౌడు కూతురు పద్మిని వివాహానికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదివారం నంద్యాల పట్టణం ఎన్ జీ ఓ కాలనీలోని హౌసింగ్ బోర్డు కో– ఆపరేటివ్ సోసైటీ ఫంక్షన్ హాల్ లో భాస్కర్ గౌడు కూతురు వివాహం జరిగింది. అతిథిగా పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భాస్కర్ గౌడు కుటుంబ సభ్యులు, బంధువులతో ముచ్చటించి నూతన వధూ వరులు పద్మిని, జయ సూర్య గౌడు లను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు చెప్పారు.

## నెహ్రూ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా జగదీష్ ఎన్నిక



**రామంతాపూర్, మే 11 (నిఘా న్యూస్):** రామంతపూర్ నెహ్రూ నగర్ సంక్షేమ సంఘానికి జరిగిన ఆదివారం ఎన్నికల్లో అధ్యక్షులుగా ముత్తినేని జగదీష్ గెలుపొందారు. జగదీష్ కు 22 ఓట్లు రాగా ఆయనపై పోటీ చేసిన నరసింహకు 14 ఓట్లు పోలయ్యాయి. నెహ్రూ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన జగదీష్ బిజెపిలో జిల్లా రాష్ట్రస్థాయి పదవులు నిర్వహించారు. జగదీష్ ప్రస్తుతం సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడుగా ఉన్నారు. సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఇంద్రసేన పతి, కోశాధికారిగా గాజుల సురేష్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ సురేష్ అశోక్ ఉప్పలయ్య కొట్టాల బాలరాజ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.ద

## వెంకటాపురంలో శ్రీ నరసింహ స్వామి జయంతి వేడుకలు



**వలిగొండ, మే 11(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెంకటాపురం శ్రీనృసింహస్వామి జయంతి సందర్భంగా శ్రీస్వామివారికి 108 కళాశాలతో అభిషేకం, శ్రీస్వామివారి కళ్యాణ మహోత్సవం, పల్లకి ఊరేగింపు సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడమైనదని దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు, దేవస్థానం మాజీ చైర్మన్ కేశిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటాపురం మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం, బోడ సుదర్శన్, తోట నాగయ్య, గ్రామ పెద్దలు, అర్చకులు, సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండువగా నరసింహుడి జయంతి వేడుకలు

### సుదర్శన హెూమం, కళ్యాణ మహెూత్సవంలో భారీగా పాల్గొన్న భక్తులు



**తూప్రాన్, మే 11 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని రామాలయం సమీపంలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు ఆదివారం వేదమంత్రాల వేద పండితుల సమక్షంలో ఉదయం సుదర్శన హెూమం స్వామి వారి కళ్యాణ మహెూత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు మామిండ్ల కృష్ణ, కంటాయపాలెం వేణుగోపాల్, ప్రవీణ్ లు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు అర్చన అభిషేకాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణ మహెూత్సవ వేడుకల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, భక్తులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా కూనపురి రాములు 11వ వర్ధంతి



**వలిగొండ, మే 11(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం దాసిరెడ్డి గూడెం గ్రామంలో స్వర్గీయ కునపూరి రాములు 11వ వర్ధంతి కార్యక్రమాన్ని మాజీ మార్కెట్ చైర్మన్ కునపూరి కవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి, క్యామ మల్లేశం యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ పైల్ల రాజావర్ధన్ రెడ్డి దేగల పాండరి పడమటి మమత సంజీవరెడ్డి ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కునపూరి కుటుంబ సభ్యులు అభిమానులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల నరసయ్య జ్ఞాపకార్థం అన్నదానం



**వలిగొండ, మే 11(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి జాతర సందర్భంగా, ధ్వజస్తంభము నిలపడం జరిగింది. ఈ సందర్భంగా కీ.శే. మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్న ప్రసాద దాతలు, కుమారులు తుమ్మల శ్రీనివాస్, తుమ్మల శ్రీధర్,వారి కుటుంబ సభ్యులు తుమ్మల నరసయ్య అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# డాకారులకు బ్యాట్లు పంపిణీ చేసిన వేణు యాదవ్




**కొలిమిగుండ్ల, మే 11 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని మీర్జాపురం గ్రామంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బీసీ ఇందిరమ్మ దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా క్రికెట్ క్రీడాకారులకు టిడిపి యువ నాయకుడు వేణు యాదవ్ బ్యాట్లను ఆదివారం పంపిణీ చేశారు. క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకే క్రీడా పరికరాలను పంపిణీ చేసినట్లు టిడిపి యువ నాయకుడు వేణు యాదవ్ తెలిపారు. మీర్జాపురం గ్రామంలో యువతకు అన్ని సహాయ సహకారాలు అందజేస్తామని వేణు యాదవ్ అన్నారు.

# కనకాద్రిపల్లెలో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**కొలిమిగుండ్ల, మే 11 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో పి.తిరుమలరెడ్డి అనే వ్యక్తి మండల వ్యాపారంలో నష్టం వచ్చి అప్పులు ఎక్కువ కావడంతో దిక్కుతోచక తన ఇంట్లోనే ఫ్యాను ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య సత్య అనసూయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# గంగమ్మ తల్లికి సారె సమర్పించిన ఎంపీ గురుమూర్తి



**తిరుపతి, మే11 (నిఘా న్యూస్):** తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా తాతయ్య గుంట గంగమ్మ తల్లికి తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి సారె సమర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.

# అనుమతి లేకుండా బోర్లు వేస్తే చర్యలు తప్పవు

### ఉప్పల్ ఎమ్మార్వో టి.వాణి రెడ్డి




**ఉప్పల్, మే 11 (నిఘా న్యూస్):** మీరు కొత్త బోర్ వేస్తున్నారా..! అయితే ఎమ్మార్వో అనుమతి తప్పక తీసుకోవాల్సిందే. ఒకవేళ అనుమతి లేకుండా ఇష్టానుసారంగా బోర్లు వేస్తే చర్యలకు గురికాక తప్పదని ఉప్పల్ ఎమ్మార్వో టి,వాణి రెడ్డి అన్నారు. ఎందుకంటే వాల్టా చట్టం అమలుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది.ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మార్వో టి,వాణి రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ మండల పరిధిలోని ఎమ్మార్వో అనుమతి లేకుండా బోర్లు వేయడానికి వీలు లేదని అన్నారు,అనుమతి లేకుండా బోర్లు వేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మార్వో టి,వాణి రెడ్డి మండల ప్రజలకు తెలిపారు. ఆదివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ భగయత్ లోని అనుమతి లేకుండా బోరు వేస్తున్న బోర్లును ఉప్పల్ ఎమ్మార్వో టి, వాణిరెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఉప్పల్ ఆర్,ఐ సామ్సన్ పాల్ జూనియర్ అసిస్టెంట్ వెంకన్నలు సీజ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతి తీసుకొని బోర్ వేసుకోవాలని వారు సూచించారు,అనుమతి లేకుండా బోర్ వేస్తే కఠిన చర్యలు తప్పవు అని వారు హెచ్చరించారు, ప్రభుత్వ భూముల పరిరక్షణకు తహశీల్దార్ కార్యాలయం కీలకంగా వ్యవహరిస్తోంది. ఉప్పల్ మండల పరిధిలోని అక్రమ బోర్లు తవ్వకాలను గుర్తించి, వాటిని ఆపడం ద్వారా అధికార యంత్రాంగం ప్రజా వనరులను కాపాడుతోంది. తహశీల్దార్ ఆధ్వర్యంలో జరిగిన ఆకస్మిక తనిఖీల్లో అనుమతులేకుండా వేసిన బోర్లు బయటపడిన వెంటనే చర్యలు తీసుకోవడం గమనార్హం. సంబంధిత యంత్రాంగాలతో సమన్వయంతో స్పందించి, వెంటనే బోరు తవ్వకాన్ని ఆపించి భూమిని ప్రభుత్వ అధీనంలోకి తీసుకోవడం ద్వారా తహశీల్దార్ ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నారు. ప్రజల ఆరోగ్య భద్రతకే కాదు, భవిష్యత్తులో నీటి వనరుల పరిరక్షణకూ ఈ చర్యలు మేలుగా నిలుస్తాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం మార్గదర్శకాలను పాటిస్తూ పని చేస్తున్న తహశీల్దార్‌కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల అభ్యర్థనలపై శ్రద్ధ చూపుతూ, సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపుతున్న తహశీల్దార్ సేవలపై ప్రజల్లో నమ్మకం పెరిగింది.

# రవీంద్రబాబును అభినందించిన వైస్ చాన్స్ లర్




**తిరుపతి, మే 11(నిఘా న్యూస్):** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనేట్ హాల్లో ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ ప్రజా కళావేదిక డైరెక్టర్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్, కల్చరల్ అఫైర్స్ వారి ఆధ్వర్యంలో అరవ జయపాల్ నిర్వహణలో మన పల్లి జానపద జాతర కార్యక్రమానికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ అప్పారావు అధ్యక్షత వహించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పాకాల మండలం గ్రంథాలయ అధికారి తలారి పల్లికి చెందిన కవి గాయకులు, తాళ్ల రవీంద్రబాబు జానపద జాతరలో తన స్వయంగా రచించిన జానపద కవితలు జానపదాలు గానం చేశారు. సామాజిక చైతన్యంతో పాటలను ఆలపించారు. ఈ సందర్భంగా రవీంద్రబాబును ఘనంగా సన్మానం చేశారు.

# అంధకారంలో అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్





### చీకట్లో మందు బాబుల చిందులు

### ఇబ్బందులు పడుతున్న మార్నింగ్ వాకర్స్

**అంబర్‌పేట, మే 11(నిఘా న్యూస్):** హైదరాబాద్ మహానగరంలో ప్రసిద్ధిగాంచిన అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్‌లో అంధకారం రాజ్యమేలుతోంది. ప్రతినిత్యం తెల్లవారుజామున, సాయంత్రం వేళల్లో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ గ్రౌండ్‌కు వాకింగ్ చేయడానికి వస్తుంటారు. ఈ విశాలమైన మున్సిపల్ గ్రౌండ్ లో జిహెచ్ఎంసి ఎలక్ట్రిక్, స్పోర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో లైట్లను ఏర్పాటు చేయలేదు. లైట్లు ఏర్పాటు చేయక పోవడంతో తెల్లవారుజామున, సాయంత్రం ఆరు గంటల తర్వాత గ్రౌండ్ లో చీకట్లు అలుముకొని వాకర్లు వాకింగ్ చేయడానికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికి తోడు గ్రౌండ్ లో పలుచోట్ల గోతులు ఉండడం, చీకట్లో అవి కనిపించగా వాకర్లు అందులో పడి గాయాల పాలవుతున్నారని పలువురు తెలిపారు. అదేవిధంగా రాత్రుళ్లు చీకటిని ఆసరాగా చేసుకుని కొంతమంది మందుబాబులు స్థానికంగా ఉన్న వైన్ షాప్‌ల నుంచి మద్యాన్ని కొనుక్కొని తీసుకొచ్చి గ్రౌండ్‌లో కూర్చుని మద్యం సేవిస్తున్నారని వారు పేర్కొన్నారు. మద్యం మత్తులో తాగిన మద్యం సీసాలను మందుబాబులు అక్కడే పగలగొడుతున్నారని, చీకట్లు గాజు పెంకులు వాకర్స్ కాళ్లకు గుచ్చుకుంటున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ మున్సిపల్ గ్రౌండ్ లో షటిల్, వాలీబాల్ కోర్టులు ఉన్నప్పటికీ, సాయంత్రం వేళల్లో చీకటి కారణంగా క్రీడాకారులు ఆడలేని పరిస్థితులు నెలకొన్నాయని వారంటున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మంత్రి పొన్నంను కలిసిన విఎస్ పిఎస్ నేత గోవర్ధన్



**అబ్దుల్లాపూర్‌మెట్, మే 11(నిఘా న్యూస్):** వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఆయన నివాసంలో కలిసిన దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెలిమండ్ల గోవర్ధన్ మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల సదరం క్యాంపులు రంగారెడ్డి జిల్లా ఏరియా హాస్పిటల్ కొండాపూర్, వనస్థలిపురం ఏరియా హాస్పిటల్లో గత 15 సంవత్సరాలుగా వికలాంగుల సదరమ్ క్యాంపులు ఏరియా హాస్పిటల్ నందు జరుగుతుండేవి. ఇప్పుడు యూడిఐడి కార్డు ఇస్తామని తెలంగాణ గవర్నమెంట్ ప్రకటించి ఐదు నెలలు గడుస్తున్నా ఎటువంటి క్యాంపులు జరగట్లేదు. కొండాపూర్ హాస్పటల్ను తీసివేశారు. బదులుగా గాంధీ హాస్పిటల్ను చేర్చడం జరిగిందని కొండాపూర్ హాస్పిటల్ పరిధిలో ఉన్న 9మండలాలు చేవెళ్ల,చౌదర్ గూడా, ఫరూక్నగర్, కేశంపేట, షాద్నగర్, శంషాబాద్, శంకర్పల్లి, షాబాద్, రాజేంద్రనగర్ మండలాలో ఉన్న వికలాంగులు గాంధీ హాస్పిటల్‌కి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. గాంధీ హాస్పిటల్ దూరమవుతుందనీ దయచేసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు న్యాయం చేయాలని గాంధీ హాస్పిటల్ ను తీసివేయాలని గతంలో మాదిరిగానే కొండాపూర్ హాస్పిటల్లో వికలాంగుల సదరన్ క్యాంపులు యధావిధిగా కొనసాగించాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌వీఎస్ జిల్లా అధ్యక్షులు నరసింహ చారి, సురేష్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ హబ్‌ను సందర్శించిన ఖమ్మం ఎంపీ



**ఖమ్మం, మే 11(నిఘా న్యూస్):** నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలో నూతనంగా ప్రారంభమైన స్పోర్ట్స్ హబ్‌ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం సందర్శించారు.నిర్వాహకులు బోడేపూడి రాజా స్వాగతం పలికి.. స్పోర్ట్స్ హబ్ ప్రత్యేకతలు వివరించారు. ఎంపీ స్వయంగా.. ఆ ప్రాంగణమంతా కలియతిరిగి పరిశీలించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. క్రీడాకారుల కోసం.. ఓపెన్ స్విమ్మింగ్ పూల్, అధునాతన సౌకర్యాలతో జిమ్, ఇతర క్రీడా ఏర్పాట్లు చేయడం ఎంతో బాగుందని నిర్వాహకులు బోడేపూడి రాజాను అభినందించారు. ఔత్సాహిక క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్పోర్ట్స్ హబ్ ప్రయత్నం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వెంట రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మే 16న కలెక్టర్ కార్యాలయం ముట్టడి

### ఎన్.పి.ఆర్.డి.జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్



**వలిగొండ, మే 11(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని సుంకిశాల చౌరస్తాలో దగ్గర వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి మండల కమిటీ ఆధ్వర్యంలో మే 16, 17 తేదీ జరగబోయే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి విజయవంతం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించాలని ఈ సందర్భంగా ఎన్.పి.ఆర్.డి. జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులందరికీ అంత్యోదయ రేషన్ కార్డ్స్ ఇచ్చి అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి అదేవిధంగా వికలాంగులకు స్పెషల్ కోట లో వికలాంగులకు ఇండ్లు కూడా మంజూరు చేయాలని అన్నారు. అదేవిధంగా 2010 నుండి పెన్షన్ పొందుతున్న ప్రతి వికలాంగులకి యూ డి ఐ డి కార్డు పంపిణీ చేయాలని స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసిన వారికి వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో వికలాంగులతో ప్రత్యేకంగా శ్రమ శక్తి సంఘాలను ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేసి 150 రోజులు పని కల్పించాలి రోజుకు 600 ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలతో సతమతమవుతున్న వికలాంగులకు చేయూతనిచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎన్పిఆర్డి డిమాండ్ చేస్తున్నాము. అదేవిధంగా మే16,17 తేదీ జరగబోయే ధర్నాకు అనేకమంది వికలాంగులు వచ్చి తమ ఆవేదనని చెప్పుకోవాలనీ మండల వికలాంగులు అందరు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి మండల గౌరవ అధ్యక్షులు ఏర్ర బజార్ మండల అధ్యక్షురాలు బర్ల పార్వతి మండల నాయకులు ఎదురుగట్ల రవి ఎదురుగట్ల సలామిటి ఎదురుగట్ల ఆనంద్ రావు ఎదురుగట్ల అంజమ్మ కొమరమ్మ కాసుల వెంకటేశం తదితరు పాల్గొన్నారు.





**జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ అన్నావర్జుల మారుతి దివాకర్ కుమారుడు చైతన్య తేజస్వి, స్వాతి దంపతుల వివాహం ఆదివారం నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ వేడుకల్లో కేంద్రం మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, నల్లకుంట కార్పొరేటర్ అమృత, మాజీ కార్పొరేటర్లు పులి జగన్, గరిగంటి శ్రీదేవి రమేష్ తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.**

– అంబర్‌పేట మే 11(నిఘా న్యూస్):

# కాచిగూడ ఏసీపీగా హరీష్ కుమార్




**కాచిగూడ, మే 11(నిఘా న్యూస్):** కాచిగూడ ఏసీపీగా వై. హరీష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. సి సి ఎస్ లో ఏసీపీగా పనిచేస్తున్న 1995 బ్యాచ్ కి చెందిన హరీష్ కుమార్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఈయన ఏసీబీలో కూడా పనిచేశారు. ఈ సందర్భంగా ఏసీపీ హరీష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. కాచిగూడ, అంబర్ పేట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే



**నిజాంపేట్, మే 11(నిఘా న్యూస్):** నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన మాదిరే సాయమ్మకు ఆసుపత్రి వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 18 వేల రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు జగదీశ్వర చారి, మాజీ ఉప సర్పంచ్ రామచంద్ర పటేల్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, లింగ గౌడ్, రాజా గౌడ్, కృష్ణ, అంబదాస్ గౌడ్,గోపాల్, హనుమా గౌడ్ తదితరులు ఉన్నారు.

# గౌడవెల్లి జెడ్పి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మేడ్చల్, మే 11(నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలోని గౌడవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008-09 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేశారు. ఉపాధ్యాయులు భవాని,గీర్వాణి,రవి, ఇబ్రహీం లకు పూల బొకేలు అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి సీతక్క



**వరంగల్, మే 11 (నిఘా న్యూస్):** ములుగు మండలం పందికుంట భూపాల్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండ యాదగిరి తండ్రి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల కోమల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసు కున్నారు. ములుగు మండలం కొత్తూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రావు తండ్రి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ పిఎస్ పరిధిలో వాహన తనిఖీలు



**నారాయణపేట, మే 11 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆత్మకూర్ ఎక్స్ రోడ్ వద్ద ఏఎస్ఐ మసూద్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఐ మసూద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలని తెలిపారు. వాహనదారులు వాహనాలకు సంబంధించి సరైన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు.

## మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### ఇంటింటికి కరపత్రాలు అందజేసిన సిఐటియు నేతలు



**మొవ్వ, మే 11 (నిఘా న్యూస్):** ఈనెల 20వ తారీకున జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలంటూ 13వ తారీఖున మొవ్వ పంచాయతీ ఆఫీస్ వద్ద మధ్యాహ్నం 2 గంటలకు జరిగే జనరల్ బాడీ మీటింగ్ కి రావాలని మండలంలోని అంగన్వాడీ, ఆశాలు, బిల్డింగ్, వ్యవసాయ కార్మికులు, ప్రజాసంఘాలు నాయకులను కలిసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఆహ్వాన పత్రికలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల సిఐటియు కార్యదర్శి కాకి రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొడాలి కరుణాకరావు, పంచాయతీ జిల్లా కార్మిక నాయకులు కొడాలి శ్రీనివాసరావు, సిఐటియు మండల నాయకులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం పాల్గొని ఆహ్వాన పత్రికలు పంచడం జరిగింది.

## అమర జవాన్లకు శ్రద్ధాంజలి

### సైనికుల సాహసంతోనే మనం సురక్షితంగా ఉన్నాం



**హైదరాబాద్, మే 11 (నిఘా న్యూస్):** సైనికుల సాహసంతోనే భారతదేశం ఎంతో పటిష్టంగా, సురక్షితంగా ఉందని ఓల్డ్ సిటీ వాకర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.ఉమేష్ గౌడ్ అన్నారు. పాక్ భారత్ దేశాల మధ్య జరిగిన యుద్ధంలో 14 మంది పాక్ సైనికులను చంపిన తెలుగు జవాన్ అమరవీరులు మురళి నాయక్, సచిన్ యాదవ్ లకు 2 నిముషాలు మౌనం పాటించి జాతీయ జెండాలతో నినాదాలు చేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. సైనికులకు వెన్ను దన్నుగా ఉండాలని అమెరికా పర్యటనలో ఉన్న అసోసియేషన్ ముఖ్య సలహా దారు, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ తన సందేశాన్ని పంపారు. ఆర్య సమాజ్ ప్రచార కార్యదర్శి, జాతీయ యోగ గురువు ఎస్.రామకృష్ణశాస్త్రి అమరవీరుల జవాన్లపై శాంతి గేయాలను పాడారు. ఆల్ ఇండియా రేడియో రిటైర్డ్ టెక్నికల్ ఆఫీసర్ టి.నరేందర్ రెడ్డి, కే.రఘు, బి.శేఖర్, ఎం.కిరణ్ చారి, ఎస్.సురేందర్, బి.ఆంజనేయులు చారి, ఎం.శశిధర్ చారి, బి.వెంకటేష్, విజయ్ కుమార్, రాజ ప్రభు, బాక్సింగ్ కోచ్ ప్రతాప్, ప్రదీప్ పాల్గొన్నారు.

## అంబిలి పంపిణి చేసిన ఆరణి మదన్



**తిరుపతి, మే 11(నిఘా న్యూస్):** తాతయ్యగుంట గంగమ్మ జాతరలో భాగంగా ఆదివారం మాతంగి వేషంలో భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారు. గాంధీపురం సర్కిల్లో కార్పొరేటర్ ఎస్ కే బాబు ఆధ్వర్యంలో అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు అంబలిని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తనయుడు ఆరణి మదన్ పంపిణీ చేశారు. భక్తుల సౌకర్యార్థం ఎస్ కే బాబు అంబలి ఏర్పాటు చేయడం సంతోషకరమని ఆరణి మదన్ అన్నారు. నియోజకవర్గ ప్రజలకు మదన్ ముందస్తు గంగజాతర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్రా నారాయణ, కార్పొరేటర్లు నరసింహాచ్చారి, నరేంద్ర, తిరుత్తుణి వేణుగోపాల్, పాతకం వెంకటేష్, రాజేష్ యాదవ్, బాలిశెట్టి కిషోర్, కుమార్, మల్లిశెట్టి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి



**తిరుపతి, మే 11 (నిఘా న్యూస్):** వేసవికాలం ఎండల దృష్ట్యా ఈ మే 12వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, 9.30 నుండి 10.30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మే 12 వ తేది సోమవారం ఉదయం 9 గంటల నుండి 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం, 9.30 నుండి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ తెలియజేశారు.

### భారత జవాన్లకు

# మనో ధైర్యాన్ని ప్రసాదించాలని పూజలు



**బాలాపూర్, మే 11 (నిఘా న్యూస్):** ఆపరేషన్ సింధూర్లో భాగంగా తీవ్రవాదాన్ని అంతం చేయడమే లక్ష్యంగా ధైర్యంగా సాహసోపేతంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా వారి క్షేమం కోరుతూ బాలాపూర్ గ్రామంలోని సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశాన్ని కాపాడుతున్న మన సైనికుల పట్ల మనం ఉన్న కృతజ్ఞతను కేవలం మాటలతో కాక, మన కార్యాచరణతో చూపాలనీ అన్నారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమం ద్వారా దేశానికి సేవ చేసే వారిని మేము స్మరించుకుంటున్నాం అని పేర్కొన్నారు. కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2 అధ్యక్షులు రాముడి వీర కర్ణ రెడ్డి రేసు నరసింహారెడ్డి, గౌర శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, కళ్ళెం లక్ష్మారెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, పన్నాలా భార్గవ్ రెడ్డి, రావుల మల్లేష్, కె అరవింద్, తిరుపతి సంతోష్, రామిడి మహేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శీను నాయక్, పవన్, రఘునాయక్, అడిగే రవితేజ, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించాలి

- బోడుప్పల్లో 325వ వారం అంబేద్కర్ కు జ్ఞానమాల
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మైసయ్య



**బోడుప్పల్, మే 11 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 325వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. అదేవిధంగా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ సిందూర్ నేడు విశ్వవ్యాప్తంగా భారత ఔన్నత్యాన్ని పెంచిందన్నారు. పాకిస్తాన్ భవిష్యత్తులో భారత్ వైపు చూడాలంటే భయం పుట్టే విధంగా మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకొని తీవ్రవాదానికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటూ ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు ఘన నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీరాములు, మైసగల్ల శ్రీకాంత్, గరుగుల యాకయ్య, మైసగల్ల రాము, దిలీప్, రాజేష్, యాకూబ్, వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు

## గాంధీ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ



**కరీంనగర్, మే 11 (నిఘా న్యూస్):** స్థానిక పాత శిశు మందిర్ రోడ్లో గాంధీ క్లబ్స్ కరీంనగర్ కార్యాలయంలో గాంధీ క్లబ్స్ కరీంనగర్ అధ్యక్షులు తాటికొండ భాస్కర్ - అరుణల 48వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం మజ్జిగ వితరణ చేశారు. ప్రతి సంవత్సరం వివాహ వార్షికోత్సవ సందర్భంగా ప్రజలకు మజ్జిగ వితరణ చేస్తున్నామని భాస్కర్ తెలిపారు. మొదట గాంధీ క్లబ్స్ కరీంనగర్ మాజీ ప్రధాన కార్యదర్శి, లైఫ్ మెంబర్ కొత్త ప్రకాశ్, శాలువాతో భాస్కర్ అరుణ లను సన్మానించారు. 200 మందికి మజ్జిగ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ లక్ష్మణ్ రాజ్ ,కాంగ్రెస్ నాయకులు చింతల కిషన్, ఉప్పుల రామేశం, లక్ష్మణ చారి, బెజ్జంకి రాజేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సొరకాయల పాళ్యం పాఠశాల పూర్వ విద్యార్థుల కలయిక

### పాఠశాలకు పూర్వ వైభవం తీసుకొస్తాం : ఎన్ చిన్న బాబు



**రామచంద్రపురం, మే11(నిఘా న్యూస్):** రామచంద్రపురం మండలంలోని సొరకాయల పాళ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో చదువుకున్న పూర్వపు విద్యార్థులు అపూర్వ కలయిక జరిగింది. ఆదివారం పాఠశాల ప్రాంగణంలో 1999- 2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థుల సంఘ అధ్యక్షుడు ఎన్.చిన్న బాబు మాట్లాడుతూ తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలను అభివృద్ధి చేసి పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు. పేద విద్యార్థులు పాఠశాలకు చేరుకోవడానికి పూర్వ విద్యార్థుల సహకారంతో ఉచితగా ఆటోలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు పాఠశాల గదులు మరమ్మతులు, రంగులు వేయించడానికి రెండు లక్షల 47 వేలు ఖర్చు చేశామన్నారు. విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమకు విద్య నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపకలను అందించారు. ఈ కార్యక్రమంలో గురువులు రాధాకృష్ణ, నారాయణ ఆచ్చారి, మార్కొండ నాయుడు, షణ్ముగం,వీర రాఘవులు నాయుడు, గంగిరెడ్డి,గోపాల్, పూర్వ విద్యార్థుల సంఘం ఉపాధ్యక్షులు నీలారాణి, కార్యదర్శి మధుసూదన్, కోశాధికారి ముని చంద్ర నాయుడు, పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల నివారణకు యోగాభ్యాసం : రిత్ దేవ్





**తిరుపతి, మే 11 (నిఘా న్యూస్):** శ్రీ రామకృష్ణ మిషన్ ఆశ్రమంలో అన్ని వ్యాధుల నివారణకు ప్రత్యేక యోగాభ్యాసంను గత వారం రోజులుగా నిర్వహించామని నేడు చివరి రోజున స్థానిక మున్సిపల్ పార్క్ పతాంజలి బృందంతో కలిసి యోగా ఋషి స్వామి రాందేవ్ శిష్యులు రిత్ దేవ్ చే మే 4 నుంచి 11వ తేదీ వరకు ప్రత్యేక యోగాభ్యాసం నిర్వహించామని తద్వారా గుండె జబ్బులు, రక్తపోటు, డయాబెటిస్, ఊబకాయం, గ్యాస్, మలబద్ధకం, వెన్నునొప్పి, గర్భాసయ సమస్యలు, అలర్జీ, ఆస్మా, మైగ్రేన్, కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి, మానసిక ఒత్తిడి లను ఇలా అన్ని రకాల వ్యాధుల ను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పతాంజలి యోగ సమితి, భారత స్వాభిమాన్, మహిళా పతాంజలి యోగ సమితి, పతాంజలి యువ భారత్, పతాంజలి కిసాన్ సమితి,కలిసి నిర్వహించాలని తెలిపారు. ఆదివారం మున్సిపల్ పార్కులో పతాంజలి ప్రభాకర్ గురువు ఆధ్వర్యంలో కలిసి ప్రత్యేక యోగాభ్యాసమును నిర్వహించారు. అనంతరం యోగ రా ఫుడ్ను అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, సోమేశ్వర్, జగన్నాథం, ఓటేరు కృష్ణ, చంద్రశేఖర్, కమలమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


### అభయాంజనేయ స్వామి దేవాలయంలో....

# మహా మండపం, రాజగోపురం శిఖర ప్రతిష్ట

### వర్టెక్స్ అధినేత వేగేశ్న వెంకటరాయ వర్మ దంపతుల పూజలు



**కూకట్పల్లి, మే 11 (నిఘా న్యూస్):** హైదర్ నగర్ డివిజన్ పరిధి శ్రీనివాసకాలనీలోని పర్వతవర్ధని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి సహిత శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రముఖ భవన నిర్మాణ సంస్థ వర్టెక్స్ అధినేత వేగేశ్న వెంకటరాయ వర్మ (వర్టెక్స్ వర్మ), ధర్మపత్ని లక్ష్మీకుమారి దంపతులు నూతనంగా నిర్మించిన మహా మండపం, రాజగోపురం శిఖర ప్రతిష్ట మహోత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు, కాలనీవాసుల సమక్షంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వర్టెక్స్ వర్మ, లక్ష్మీకుమారి దంపతులు మహోత్సవాల్లో శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో పూజలు జరిపించి రాజగోపురం శిఖర ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా వర్టెక్స్ వర్మ మాట్లాడుతూ, ప్రజలందరిపై భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరుకున్నట్లు చెప్పారు. పాడిపంటలతో ఉభయ తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మహా మండపం, నూతన రాజగోపురం నిర్మాణపు దాత వేగేశ్న వెంకటరాయ వర్మ (వర్టెక్స్ వర్మ), ధర్మపత్ని లక్ష్మీకుమారి దంపతులకు కాలనీవాసులు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ ప్రధాన అర్చకులు శనగవరపు యశ్వంత్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు జరిగాయి. హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు, పెద్దసంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్ జిల్లా శంకర్ నిశ్చితార్థం కార్యక్రమానికి మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ ఆదివారం హాజరై ఆశీర్వదించారు. నల్గొండ జిల్లా కనగల్ మండలం రేగట్ట గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమానికి యాదాద్రి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలేన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, కూరెళ్ల పరమేష్, కూరెళ్ల రవి,జిట్ట సాయికుమార్, దాసరి నవీన్ కుమార్, తాళ్లపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

– మోత్కూరు, మే 11 (నిఘా న్యూస్):

## దేశవ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

### సీఐటీయు మోత్కూర్ మండల కమిటీ




**మోత్కూరు, మే 11(నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు మోత్కూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివారం బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కూరెళ్ళ నర్సింహా మాట్లాడారు. శతాబ్ది కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని అవి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మికులను కట్టు బానిసలుగా మార్చేలాగా ఉన్నాయని, కార్మికులు ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారని అన్నారు.కార్మిక శాఖ నిర్వీర్యం జరిగే ప్రమాదం ఉందని అన్నారు.ఈ నేపథ్యంలో కార్మికులందరూ సమాయత్తమై ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు ఎస్.కె శ్రీను, ఉపాధ్యక్షులు కందుకూరి నర్సింహ, శ్రీశైలం, దాసరి నర్సింహా, మేకల నర్సింహా, చేకూరి శ్రీశైలం, బండారు రాజా, అంబటి నర్సింహ, నామ శివ, లతీఫ్, సంజీవ, బెల్లంకొండ అంకమ్మ, సెంట్రింగ్ సంఘం గౌరవ అధ్యక్షులు జంగా సతీష్, ఆటో ట్రాలీ సంఘం అధ్యక్షులు రాంపాక పరశురాములు, ఉపాధ్యక్షులు అన్నెపు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల, మే 11 (నిఘా న్యూస్): ఆదివారం గీసుగొండ మండలం కొనయమాకుల రైతు వేదికలో గీసుగొండ,సంగెం,15,16,17 వ డివిజన్ లకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం అని,నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. గీసుకొండ మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు 40 లక్షల 13వేల రూ, సంగెం మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు 41 లక్షల 65వేల 500రూ విలువ రూ,17 వ డివిజన్ కి చెందిన 13 మంది లబ్ధిదారులకు 4 లక్షల 37వేల 500 రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా 1740 మందికి 5 కోట్ల 65 లక్షల 79 వేల 500 రూపాయల విలువ గల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు.

## ప్రేమ్నగర్లో లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు



**అంబర్పేట, మే 11(నిఘా న్యూస్):** అంబర్ పేట ప్రేమ్ నగర్ లోని శ్రీ వీర అభయాంజనేయ స్వామి సహిత పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించారు. దేవాలయ అర్చకుడు ఆత్రేయ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ,ప్రేమ్ నగర్ భక్తజన బృందం, విశ్వ భారతి యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### తహసిల్దార్ అశ్రిపున్నిసాబేగం

**బెల్లంకొండ, మే 11 (నిఘా న్యూస్):** పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండల పరిధిలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహిస్తామని మండల తహసిల్దార్ అశ్రిపున్నిసా బేగం తెలిపారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ.. అన్ని శాఖల అధికారులు సోమవారం 10 గంటలకు తహసిల్దార్ కార్యాలయం నందు పాల్గొంటారు. ప్రజలు ఏదైనా శాఖకు సంబంధించి సమస్యలు ఉన్న యెడల హాజరై తమ సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు.

# చర్లపల్లిలో ఖైదీల వార్షిక క్రీడలు

**సాంస్కృతిక వేడుకలకు హాజరైన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి**



**శామీర్‌పేట, మే11(నిఘా న్యూస్):** చర్లపల్లి కేంద్ర కారాగారంలో రాష్ట్రస్థాయి ఖైదీల 6వ వార్షిక క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాల ముగింపు వేడుకలలో అతిథులుగా హాజరైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్న జైళ్ళ శాఖ డిజి సౌమ్య మిశ్రా, ఐజిలు రాజేష్, మురళి,డీఐజీ లు సంపత్, శ్రీనివాస్, జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తదితరులు. రాష్ట్రంలోని నాలుగు ప్లాటూన్స్ నుండి 220 మంది ఖైదీలకు వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, చెస్, క్యారమ్స్, పాటలు, డాన్స్, 100,800 మీటర్ల పరుగు పందేల్లో నిర్వహించిన పోటీలు. పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అనాలోచిత క్షణీక ఆవేశాలు మనిషిలో రాక్షసత్వాన్ని పైకి లేపి నేర చరిత్రకు శ్రీకారం చుడుతుంది. కుటుంబం సమాజానికి దూరం అవుతూ దౌర్భాగ్యమైన జైలు జీవితాన్ని అనుభవిస్తూ ప్రచ్ఛత్తాప పడాల్సి వస్తుంది. ప్రతి మనిషి ప్రేమను అలవర్చుకుని మంచితనంతో శాంతియుత సహజీవనం చేయాలి. మంచి ప్రవర్తన మనిషిని ఉన్నతులుగా తీర్చిదిద్దుతుంది.



నేరాలు, మారణ హోమాలు వీడండి. పరిశుభ్రతకు, శిక్షణకు చర్లపల్లి జైలు మంచి పేరు తెచ్చుకుందని అధికారులను అభినందించారు.

# శంకరగిరి తండాలో శిఖర, ధ్వజ ప్రతిష్ట

**హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**నేలకొండపల్లి, మే 11(నిఘా న్యూస్):** ప్రతీ ఒక్కరూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నదే తన ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం శంకరగిరి తండాలో జరిగిన శ్రీ సీతారామ లక్ష్మణ, ఆంజనేయ, శిఖర, ధ్వజ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రజలందరూ ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని, వివిధ రంగాల్లో ఉన్న వారందరినీ ఉన్నత శిఖరాలకు చేర్చాలని దేవుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం మంగాపురం తండా తదితర ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.

# సీలింగ్ ల్యాండ్ అమ్ముకొన్న మాజీ చైర్మన్ మునిపల్లి

- సీలింగ్ ల్యాండ్ ఆధారాలతో రండి
- గాంధీ చౌక్ వద్ద బహిరంగ చర్చకు నేను వస్తా
- చింతా గోపాల్ సవాల్
- కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి
- ఆర్మీ సేవల ఆర్డర్ కాపీ బహిర్గతం చేయాలి
- బిఆర్ఎస్ మాజీ మున్సిపల్ వైస్ చెర్మెన్ చింతా గోపాల్



**సంగారెడ్డి, మే 11(నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ పాలనపై రాష్ట్ర ప్రజలు ఓ వైవు ఆసహనం వ్యక్తం చేస్తూ తలలు పట్టు కుంటున్నారని ప్రజల్లో ఆధారణ పొందలేక తప్పుడు మర్గాలు ఎంచుకొని బి ఆర్ పార్టీ నాయకులు పై అసత్యప్రచరాలకు పన్నగాలు పన్ను తున్నారని సదాశివపేట బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ పేర్కొన్నారు. ఆదివారం మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్ నివాసంలో ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1971లో సర్వే నెంబర్ 590/1 సిలింగ్ భూమిని ఆర్మీలో సేవలు చేసినందుకు ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ చేర్మెన్ మునిపల్లి సత్యనారాయణతెలుపడం విడ్డూరం అన్నారు. అతను ఎప్పటి నుంచి ఎప్పటికి వరకు ఎ ఆర్మీలో సేవలు చేశారో ప్రజలకు తెలుపాలన్నారు. ఆర్మీ ఎ ఆర్డర్ ప్రకారం సీలింగ్ ల్యాండ్ కేటాయించారో తెలుపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సీలింగ్ ల్యాండ్ జీవో నోపాధి కోసం ఇస్తే స్పిన్నింగ్ మిల్లుకు అమ్ముకొన్నది వాస్తవం కదా అని ప్రశ్నించారు. ప్రజలను మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ నాయకులను నమ్మే స్థితి రాష్టంలో లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులది ఎల్లప్పుడు వక్ర బుద్ధినిచాటి పబ్బం గడుపు కుంటారని పేర్కొన్నారు. తను అధికారిక చైర్మన్ పదవిలో ఉన్నప్పుడు పేటలో ఆక్రమాలు గుర్తుకు రాలేదన్నారు. నేను ఎమ్మెల్యే తమ్ముడని అక్కసుతో స్థానిక ఏమ్మెల్యేపై అక్కసు వెళ్లగక్కడం మాను కోవాలని కాంగ్రెస్ నాయకులకు హితువు పలికారు. గాంధీ చౌక్ వద్ద సీలింగ్ ల్యాండ్ ఒర్జినల్ డాక్యుమెంట్ తీసుకొని రావాలని బహిరంగ చర్చకు సిద్ధామని సవాల్ కాంగ్రెస్ నాయకులకు విసిరారు. మున్సిపల్ రోడ్డుపై లిఫ్ట్ ఏర్పాటు చేసిన విషయం రాదంతం అవసరం లేదని మూడు నెలల్లో ఇంటి నిర్మాణ పనులు పూర్తి కాగానే తొలగించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ అధికారులకు లేఖ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ఆరోపణలుమాని ప్రజల్లో విశ్వాసం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శివరాజ్ పాటిల్ కోడూరి అంజయ్య, మాజీ కౌన్సిలర్ శ్రీశైలం చౌదరి ప్రకా ష్ ఇంద్రమోహన్ గౌడ్ నాయకులు వీరేషం షఫీ సామీ ఖజా తదితరులు పాల్గొన్నారు.

# పంట రుణాలకు నిధులు మంజూరు

**నవాంద్గి సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి**



**బషీరాబాద్, మే 11 (నిఘా న్యూస్):** నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ పరిధిలోని రైతులకు పంట రుణాల నిమిత్తం రూ.50లక్షలు మంజూరు చేయించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ కూర్మ సత్తయ్య కు నావంద్గి ప్రాథమిక సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి సొసైటీ తరఫు నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సొసైటీ పరిధిలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కేంద్ర హిందీ సలహా సంఘం సభ్యునిగా యార్లగడ్డ

**దక్షిణాది రాష్ట్రాల నుంచి ఏకైక నియామకం**



**విశాఖపట్నం, మే 12 (నిఘా న్యూస్):** పద్మ భూషణ్ ప్రఖ్యాత రచయిత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కేంద్ర వైద్య అనుబంధంగా ఉన్న హిందీ సంఘం సభ్యునిగా ఎంపికైనట్టు ఆదివారం తెలిపారు. హిందీ సలహా సంఘం కేంద్ర మంత్రిత్వ శాఖల హిందీ కార్యక్రమాల అమలును పర్యవేక్షిస్తూ భాషాపరంగా సముతుల్యతకు దోహదపడే విధంగా పనిచేస్తుంది. ఇందులో మొత్తం 17 మంది సభ్యులు ఉండగా యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాత్రమే దక్షిణ భారతదేశం నుంచి నియామక మయ్యారు.

# దొరలు, దేశముఖ్‌లతో పోరాడిన ఠాణు నాయక్



**మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి**

**బాలాపూర్, మే11 (నిఘా న్యూస్):** భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచారికి విముక్తి కోసం దొరలు దేశముఖ్‌లతో పోరాడిన వీరుడు జాటోత్ ఠాణు నాయక్ అని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని చందనచెరువు కట్టపై నూతనంగా ఏర్పాటు చేసిన కామ్రేడ్ ఠాణు నాయక్ విగ్రహాన్ని ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు, ముఖ్యంగా మన యువతకు మన వీరుల చరిత్ర తెలియాలంటే మహనీయుల విగ్రహాల ఏర్పాటు అవసరమని తెలిపారు. యువత మహనీయుల విగ్రహాలను చూసి వారి దారినీ అనుసరించి వాళ్ళ ఆశయాలను నెరవేర్చే దిశగా పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు మాట్లాడుతూ జనగామ జిల్లా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కిఠాణు నాయక్ పేరు నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. మరుగున పడుతున్న ఠాణు నాయక్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని కోరారు. ఈ విగ్రహావిష్కరణ లో టఫ్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, మాజీ ఎంపీ రవీంద్ర నాయక్, ప్రొఫెసర్ బంగ్యా భూక్యా నాయక్, విగ్రహ దాత సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలను శంకర్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మాజీ ఎంపీటీసీలు, మీర్పేట్ స్థానిక నాయకులు, మీర్పేట్ బంజారా జేఏసీ నాయకులు దీప్ లాల్ చౌహాన్, ఇంద్రావత్ రవి నాయక్, జటావత్ శ్రీను నాయక్, నీల రవి నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు జటావత్ రవి నాయక్, హాము నాయక్, ప్రొఫెసర్ శంకర్ నాయక్, రమావత్ శ్రీను నాయక్, రామ్ లాల్, సూర్య నాయక్, మోహన్ నాయక్, దాసియా నాయక్, పార్టీల కతీతంగా బంజారా నాయకులు బంజారా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జైళ్ల శాఖ డిజిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే


**జైలు పరిసర ప్రాంతాల డ్రైనేజీ సమస్యకు త్వరలో పరిష్కారం**



**చర్లపల్లి, మే 11 (నిఘా న్యూస్):** ఎన్నో యేండ్ల నుండి చర్లపల్లి డివిజన్ లో ఎన్నో సంవత్సరాలుగా కాలనీలకు సంబంధించి రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ, కృష్ణ నగర్, ఎం ఆర్ ఆర్ కాలనీ నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షకాలం నుండి నీరు బయటికి పోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జైల్ కు వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్‌గా సౌమ్య మిశ్రా అక్కడికి వెళ్లి సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వారం రోజుల క్రితం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హెూం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలవగా వెంటనే సౌమ్య మిశ్రా కి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దప్పు గిరి బాబు, నేమూరీ మహేష్ గౌడ్ ,ఎంకిర్యాల నర్సింహా, ఆనంద్ రాజు గౌడ్, పర్శు రామ్ , సాయి బాబా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన జంటను ఆశీర్వదించిన మల్లారెడ్డి





**మేడిపల్లి, మే 11 (నిఘా న్యూస్):** చిలుకూరి సుధా సుదర్శన్ ల కుమారుడి వివాహమునకు మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంద సంజీవరెడ్డి, జర్నలిస్టు ప్రతినిధులు కడారి బాలేశం వెంకటేశ్వర్లు నరసింహారెడ్డితో పాటు దర్గా దయాకర్ రెడ్డి, మీసాల కృష్ణ, డాక్టర్ రాము, నాగ శేషు, సంకూరి మురళి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఇబ్బందులతో..

# సకాలంలో ఆసుపత్రికి చేరుకోలేని అంబులెన్స్

- రాఘవేంద్ర ఆలయంలో స్పృహ తప్పిన మహిళా భక్తురాలు
- వేసవి నుండి భక్తులను రక్షించేందుకు ఏర్పాట్లు చేయని శ్రీ మఠం
- మహిళల కోసం స్నానపు గదులు మరుగుదొడ్లు లేని వైనం
- అడుగడుగునా మహిళా భక్తులకు అవమానం
- చోద్యం చూస్తున్న శ్రీ మఠం అధికారులు



**కర్నూలు, మే11 (నిఘా న్యూస్):** పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో రాఘవేంద్ర, మా వాహనాలకు దారి ఎటు అంటూ వాహనదారులు ప్రశ్నిస్తున్న వారు ఒకవైపు, అందులో భాగంగానే ఆదివారం బెంగళూరు చెందిన ఓ మహిళా భక్తురాలు సాక్షాత్తు రాఘవేంద్ర స్వామి దేవాలయం ముందు స్పృహ తప్పి పడిపోవడం జరిగింది. అందులో భాగంగానే పక్కనున్న సెక్యూరిటీ గార్డ్ స్పందించి శ్రీ మఠం అంబులెన్స్ కు ఫోన్ చేసి ఆమెను చికిత్స నిమిత్తం వారి కుటుంబ సమేతంగా శ్రీ మఠం ఆసుపత్రికి తరలించడం జరిగింది. అంతేకాకుండా, ఆమహిళను, శ్రీమఠంహాస్పిటల్కు తరలించేందుకు అంబులెన్స్ డ్రైవరు పోలీసులు సెక్యూరిటీ గార్డులు పడిన కష్టం వారి ఆవేదన అంతా ఇంతా కాదని భక్తులంటున్నారు. చివరికి వేసవి తట్టుకోలేక పడిపోయిన ఆ మహిళా భక్తురాలిని, చివరకు హాస్పిటల్కు చేర్చి శ్రీ మఠం డాక్టర్లు పరీక్షించి అనంతరం వేసవి తట్టుకోలేక బిపి ఎక్కువై ఇలా జరిగిందని ఆమెకు ఎలాంటి ప్రాణాపాయ లేదని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఇంత జరుగుతున్న వాహనదారులకు కార్పింగ్ ఏర్పాటు చేయడంలో శ్రీ మఠం అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆందోళన వ్యక్తపరిచారు. మహిళా భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో శ్రీ మఠం అధికారులు తీవ్ర ఇబ్బందులకు భక్తులను గురి చేస్తున్నారని తన తల్లి ప్రాణాలు పోయి ఉంటే మా పరిస్థితి ఏంటని వారు బోరున వినిపించారు.

ఇప్పటికైనా శ్రీ మఠం అధికారులు, అలాగే పీఠాధిపతులు స్పందించి, వాహనాలకు డబ్బులు వసూలు చేయడమే కాకుండా తమకు ప్రత్యేక వాహనాలు నిలిపేందుకు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరారు. అలాగే మహిళా భక్తులకు వేసవి కాలంలో తగు షెడ్లు స్థానపు గదులు, మరుగుదొడ్లు నిర్మించాలని మహిళా భక్తులు కోరుకుంటున్నారు. మరి శ్రీ మఠం అధికారులు, పీఠాధిపతులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com